MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక



ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 198 | సోమవారం 23 నవంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-

మారిటైం, ఇండస్ట్రియల్ గేట్‌వేగా విశాఖ

ఆసియాన్ -ఇండియా మారిటైం కాంక్లేవ్‌లో మంత్రి లోకేష్





(అంకుశం, విశాఖపట్నం, నవంబర్ 23):

మారిటైం రంగంలో ఆగ్నేయాసియా (ఆసియాన్) దేశాలతో బలమైన, శాశ్వత భాగస్వామ్యాలు కోరుకుంటున్నామని, మారిటైం కనెక్టివిటీ, టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, స్కిల్స్ రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఇండియా ఫౌండేషన్, భారత విదేశాంగ శాఖ సంయుక్త భాగస్వామ్యంతో విశాఖపట్నంలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో నిర్వహించిన ఆసియాన్ -- ఇండియా మారిటైం కాంక్లేవ్‌లో విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరీటాతో కలిసి లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. విశాఖపట్నానికి గొప్ప సముద్ర చరిత్ర ఉంది. ఇది భారతదేశ తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రానికి నిలయం. నేడు వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో ముఖ్యమైన కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. ఆగ్నేయాసియా దేశాలతో మన సంబంధాలు శతాబ్దాల నాటివి. ఆధునిక రవాణా వ్యవస్థలు రాకముందే మన తీర ప్రాంతాల మధ్య - మిగతా2లో

నంద్యాలలో అప్రజాస్వామ్య పద్ధతుల్లో

మున్సిపల్ వైస్ చైర్మన్ పీఠం కైవసం

టీడీపీ తీరుపై శిల్పా రవిరెడ్డి తీవ్ర ఆగ్రహం

క్యాంప్ రాజకీయాలు, ప్రలోభాలతో అధికార పార్టీ కుట్రలు:

మాజీ ఎమ్మెల్యే విమర్శ గైర్హాజరైన వైసీపీ అభ్యర్థి



అంకుశం న్యూస్ నంద్యాల నవంబర్ 23

నంద్యాల జిల్లా నంద్యాల మున్సిపాలిటీలో దౌర్జన్యంగా అక్రమ పద్ధతుల ద్వార్నా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్న ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో తెలుగుదేశం పార్టీ అప్రజాస్వామ్య పద్ధతులను అనుసరించిందని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. వార్డు కౌన్సిలర్లు, చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమం అనంతరం, స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా - మిగతా2లో

మున్సిపల్ చైర్మన్ పట్టాభిషేకం

100 పట్టణ సంస్థల్లో కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు



(అంకుశం, అమరావతి, నవంబర్ 23):

పట్టణ పాలనకు పట్టాభిషేకం వేళ రాష్ట్రంలో పలు చోట్ల ఘర్షణ వాతావరణం నెలకొంది. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 87 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు కలిపి మొత్తం 100 పట్టణ స్థానిక సంస్థల్లో కొత్తగా ఎన్నికైన మేయర్లు, చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తొలి సమావేశం నిర్వహించారు. ఇప్పటి నుంచి వారి పదవీ కాలం ఐదేళ్లు ఉంటుంది. కార్పొరేషన్లలో డిప్యూటీ మేయర్లు, మున్సిపాలిటీల్లో వైస్ చైర్మన్ల ఎన్నికలు కూడా జరిగాయి. 13 కార్పొరేషన్లలో విశాఖపట్నం వినహా మిగిలిన 12 చోట్ల మేయర్లు ప్రమాణం చేశారు. టీడీపీ మేయర్ ముక్కా శ్రావణి తండ్రి హఠాన్మరణంతో ఆమె ప్రమాణానికి హాజరుకాలేదు. 120 మంది కార్పొరేటర్లు మాత్రమే ప్రమాణం చేశారు. డిప్యూటీ మేయర్ ఎన్నిక - మిగతా2లో

సత్యసాయిబాబా సేవలు, బోధనలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

సాయి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయం

విద్యాశాఖమంత్రి నారా లోకేష్

అంకుశం న్యూస్అమరావతి: నవంబర్ 23

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా రాష్ట్రంలోని సాయి భక్తులందరికీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూ ర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆధ్యాత్మికత, మానవతా విలువలు, సేవాభావంతో భారతీయ సమాజంపై చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తిత్వం శ్రీ సత్యసాయి బాబా అని ఆయన కొనియాడారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశిష్టతను దేశ విదేశాలకు చాటిచెప్పడంలో సత్యసాయిబాబా విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన బోధించిన ప్రేమ, శాంతి, సత్యం, ధర్మం, అహింస అనే ఐదు మానవతా విలువలు సమాజానికి నేటికీ మార్గదర్శకంగా నిలుస్తున్నాయని తెలిపారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా మానవులందరినీ ప్రేమతో చూడాలని, సేవాభావంతో జీవించాలని ఆయన ఇచ్చిన సందేశం ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు.ఆధ్యాత్మిక బోధనలకే పరిమితం కాకుండా, సమాజంలోని పేదలు, నిరుపేదలు, నిరుపయోగిత వర్గాల అభ్యున్నతి కోసం సత్యసాయిబాబా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారని నారా లోకేష్ గుర్తుచేశారు. విద్యారంగంలో నాణ్యమైన విద్యను అందించేందుకు- మిగతా2లో

చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయాలి

-- శిక్షణ ఐపీఎస్ అధికారుల భేటీలో గవర్నర్ అబ్దుల్ నజీర్

(అంకుశం, అమరావతి, నవంబర్ 23):

రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఉండటంతో పాటు చట్టాన్ని నిష్పక్షపాతంగా అమలు చేయాలని శిక్షణలో ఉన్న యువ ఐపీఎస్ అధికారులకు గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సూచించారు. జిల్లా స్థాయి ప్రాక్టికల్ శిక్షణలో ఉన్న 78వ రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ ప్రొబేషనర్లు సోమవారం విజయవాడలోని లోక్ భవన్‌లో గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ వారితో మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచేలా ప్రజామైత్రి పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని గుర్తుచేశారు. సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ, నేర నియంత్రణలో ఆధునిక పద్ధతులను అనుసరించాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, మానవతా దృక్పథం ఒక ఐపీఎస్ అధికారికి ఉండాల్సిన మూడు ప్రధాన లక్షణాలని గవర్నర్ పేర్కొన్నారు. అంతకుముందు గవర్నర్‌తో వారు కాసేపు మాట్లాడి. తమ శిక్షణ, జిల్లాల్లో పొందుతున్న క్షేత్రస్థాయి అనుభవాలను గవర్నర్‌కు వివరించారు.

నంద్యాలలో అప్రజాస్వామ్య పద్ధతుల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ పీఠం కైవసం:

-మొదటిపేజీ తరువాయి

సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ కుట్రలపై ఆరోపణలు: మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీకి స్పష్టమైన మెజారిటీ (27 స్థానాలు) ఉన్నప్పటికీ, టీడీపీ క్యాంప్ రాజకీయాలకు తెరలేపిందని శిల్పా రవిరెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి ప్రమాణస్వీకారం వరకు అధికార పార్టీ కుట్రలు పన్నిందని, తమ పార్టీకి చెందిన ఒక కౌన్సిలర్ అభ్యర్థిని సభకు రాకుండా అడ్డుకున్నారని ఆయన ఆరోపించారు. ఆ అభ్యర్థిని ఎక్కడ ఉంచారు, బెదిరించారా లేదా ప్రలోభాలకు గురిచేశారా అనే విషయంపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఎన్నికల ప్రక్రియపై అభ్యంతరాలు: కౌన్సిల్ సమావేశంలో వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా చేతులు ఎత్తి మద్దతు తెలిపే క్రమంలో టీడీపీ కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ సుముఖంగా లేకపోయినా, ఎంపీ శబరి స్వయంగా ఆయన చేతిని పైకి ఎత్తడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని శిల్పా రవిరెడ్డి పేర్కొన్నారు. నందికోట్కూరులో ఓటు హక్కు వినియోగించుకోవాల్సిన ఎంపీ నంద్యాలలో ఓటు వేయడం, కొత్త జీఓల ద్వారా చైర్మన్‌కు అదనపు ఓటు హక్కు కల్పించడం వంటి చర్యలతో అర్హత లేకపోయినా టీడీపీ వైస్ చైర్మన్ పదవిని దక్కించుకుందని శిల్పా రవిరెడ్డి విమర్శించారు. ప్రలోభాలకు లొంగకుండా నిలబడిన వైసీపీ కౌన్సిలర్లను అభినందించారు.

పోలీసుల తీరు, భవిష్యత్ కార్యాచరణ: తనను హౌస్ అరెస్ట్ చేయడానికి చూపిన ఉత్సాహాన్ని పోలీసులు ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రజలకు రక్షణ కల్పించడానికి చూపాలని శిల్పా రవిరెడ్డి హితవు పలికారు. ప్రస్తుత పరిణామాలకు రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. తమ పార్టీలోని లోపాలను సరిదిద్దుకుని మరింత బలోపేతమై 2029 ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఇసాక్ బాషా మాట్లాడుతూ.. మెజారిటీ ఉన్న వైసీపీని కాదని క్యాంప్ రాజకీయాలతో టీడీపీ నేతలు వైస్ చైర్మన్ పదవిని దక్కించుకోవడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు వంటిదని విమర్శించారు. నంద్యాల మున్సిపాలిటీలో అధికార పార్టీ అనుసరించిన తీరు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. పదవులు ఉన్నా లేకపోయినా తాము ప్రజలకు అండగా ఉంటామని, రాబోయే రెండేళ్లలో తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



దృఢమైన వ్యక్తిత్వం యువత తోనే సాధ్యం

-స్వామి అనుపమానందజీ మహరాజ్

తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 23: దృఢమైన వ్యక్తిత్వ నిర్మాణం సాధ్యమయ్యేది యుక్త వయస్సులోనేనని కడప రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి అనుపమానందజీ మహరాజ్ అన్నారు. సోమవారం అనపర్తి జిబిఆర్ విద్యాసంస్థల సమావేశ మందిరంలో అనపర్తి శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "వ్యక్తిత్వ వికాస సదస్సు - 2026"కార్యక్రమంలో స్వామీజీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా స్వామీజీ వివేకానంద చిత్రపటానికి పూలు సమర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అనుపమానందజీ మహరాజ్ మాట్లాడుతూ వివేకానందుని స్ఫూర్తి మన ఆచరణలో ప్రతిఫలించాలని అన్నారు. రాజమహేంద్రవరం రామకృష్ణ మఠం ప్రతినిధి స్వామి సేవ్యానందజీ మహరాజ్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో సవాలన్ను ధైర్యంగా ఎదుర్కొని విజయం సాధించాలన్నారు. మొదటి రోజు సదస్సుకు జిబిఆర్ విద్యాసంస్థలు, జిబిఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూలుకు చెందిన 300 మంది విద్యార్థులు హాజరయ్యారు. సమితి అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు సత్తి వెంకట రెడ్డి (బులితమ్ము), తేతలి సుందర రామారెడ్డి, సమితి ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి సుబ్బారెడ్డి, కార్యదర్శులు తాడి చంద్రశేఖరరెడ్డి(=శేఖర్), మల్లిడి శ్రీనివాస రెడ్డి, రామకృష్ణ మిషన్ సభ్యులు ఎం దుర్గాప్రసాద్, జిబిఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నల్లమిల్లి సుబ్బా రెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పిఆర్ఎల్ స్వామి,సమితి సభ్యులు పాల్గొన్నారు.



కుతుకులూరులో సర్పంచ్,వార్డుసభ్యుల ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి

తూర్పుగోదావరి అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 23: ఈనెల 29న జరగనున్న కుతుకులూరు గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సోమవారం వైయస్ఆర్‌సిపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సబ్బెళ్ళ నాగిరెడ్డి, వార్డు సభ్యులు ఓట్లు అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి సబ్బెళ్ళ నాగిరెడ్డి, వార్డు సభ్యులను అఖండ మెజార్టీతో గెలిపించాలని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కూటమి ప్రభుత్వంలో ఈ రెండున్నరేళ్లలో మూడు లక్షల కోట్లు అప్పు తెచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను సరిగ్గా అమలు పరచలేదని, నిరుద్యోగ భృతితో పాటు 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 ఇవ్వకుండా మోసం చేశారని ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



24 ఏళ్ల యువతికి టీడీపీ బంపరాఫర్..

ఏకంగా డిప్యూటీ మేయర్ పీఠం దక్కించుకున్న చర్పిత!

ఒంగోలు డిప్యూటీ మేయర్‌గా చావలి చర్పిత బాధ్యతలు

ఒంగోలు కార్పొరేషన్ పగ్గాలు చేపట్టిన శ్రీశిల్ప, చర్పిత ద్వయం

చర్పిత ఎస్ఆర్ఎం నుంచి ఎంటెక్ పూర్తి చేసి పాలిటిక్స్‌లోకి ఎంట్రీ

కార్పొరేట్ కొలువులు కాదని ప్రజాసేవను ఎంచుకున్న యువతి

ఎన్నికల వేళ రీల్స్, సోషల్ మీడియా వీడియోలతో యువతకు కనెక్ట్

ఒకప్పుడు రాజకీయాలు అంటే తలపండిన సీనియర్లు, దశాబ్దాల అనుభవం ఉన్నవారికే పరిమితమనే భావన ఉండేది. ఆ పాత సాంప్రదాయాలకు తెరదించుతూ నేటి తరం యువత ప్రత్యక్ష ఎన్నికల్లోకి దూసుకొస్తోంది. కేవలం ఓట్లు సాధించి పదవులు దక్కించుకోవడమే కాకుండా, నగరాల అభివృద్ధిని నిర్దేశించే కీలక పాలనా పగ్గాలు చేపడుతూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు నగర పాలక సంస్థలో చోటుచేసుకున్న తాజా పరిణామం ఇందుకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది. కార్పొరేటర్‌గా గెలిచిన కొన్ని రోజుల్లోనే అత్యంత పిన్న వయసులో డిప్యూటీ మేయర్ కుర్చీని కైవసం చేసుకుని చావలి చర్పిత వార్తల్లో నిలిచారు. ఒంగోలు నగర పాలనలో ఒక అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. నగర మేయర్‌గా శ్రీశిల్ప, డిప్యూటీ మేయర్‌గా చర్పిత బాధ్యతలు స్వీకరించడంతో పాలనా పగ్గాలు పూర్తిగా మహిళల చేతుల్లోకి వెళ్లాయి. ఇందులో ముఖ్యంగా 24 ఏళ్లకే డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన చర్పిత గురించే ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జోరుగా చర్చ సాగుతోంది. నెటిజన్లు, యువత ఆమెకు సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున శుభాకాంక్షలు చెబుతున్నారు. చర్పిత ఎన్నికల ప్రయాణం ఎంతో ఆసక్తికరంగా సాగింది. టీడీపీ అభ్యర్థిగా 27వ డివిజన్ బరిలోకి దిగిన ఆమె, ప్రచారంలో వినూత్న శైలితో ప్రజల మనసులు గెలుచుకున్నారు. సాంప్రదాయ పద్ధతులకు భిన్నంగా రీల్స్, ప్రచార వీడియోలను ఉపయోగిస్తూ యువతను విశేషంగా ఆకట్టుకున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను చిరునవ్వుతో పలకరిస్తూ ఆత్మీయత చూపించిన ఆమె ప్రచార వీడియోలు నెట్టింట విపరీతంగా చక్కర్లు కొట్టాయి. ప్రత్యర్థి పార్టీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిపై తిరుగులేని విజయం సాధించి కౌన్సిల్ హాల్‌లో అడుగుపెట్టారు. ప్రఖ్యాత ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ నుంచి ఎంటెక్ పూర్తి చేసిన చర్పిత.. కార్పొరేట్ రంగంలో ఉన్నత ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ సమాజ సేవ వైపే మొగ్గు చూపారు. ఆమె కుటుంబానికి టీడీపీతో నాలుగు దశాబ్దాల సుదీర్ఘ అనుబంధం ఉంది. తండ్రి మున్సిపల్ కాంట్రాక్టర్‌గా, తాత చావలి కృష్ణయ్య గతంలో కౌన్సిలర్‌గా ప్రజలకు సేవలందించారు. అమ్మమ్మ అనంతమ్మ ప్రస్తుతం అన్నవరం దేవస్థానం బోర్డు డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. గెలిచిన వెంటనే ఓటర్ల వద్దకు వెళ్లి కృతజ్ఞతలు తెలిపిన చర్పిత.. ఇప్పుడు యువ నాయకత్వ ప్రతిభను పరిపాలనలో

మారిటైం, ఇండస్ట్రియల్ గేట్‌వేగా విశాఖ

-మొదటిపేజీ తరువాయి

వ్యాపారులు, పరిశోధకులు వస్తువులు, విజ్ఞానం, సంస్కృతిని పంచుకునేవారు. కళింగపట్నం, మచిలీపట్నం వంటి ప్రాచీన నౌకాశ్రయాలు ఈ సంబంధాల్లో కీలక పాత్ర పోషించాయి. ఒకప్పుడు సముద్రమే మన తొలి రహదారి అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థకు కొత్త ప్రాధాన్యత ఇస్తోందని లోకేష్ చెప్పారు. సాగరమాల, మారిటైమ్ ఇండియా విజన్ 2030, మారిటైమ్ అమృత్ కాల్ విజన్ 2047 ద్వారా పోర్టులు, నౌకా నిర్మాణం, రవాణా, సరుకు నిర్వహణ మౌలిక సదుపాయాలకు పెట్టుబడులు పెడుతున్నామన్నారు. ఏపీకి 1,053 కి.మీ. సముద్ర తీరం ఉంది. సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఏపీని మేజర్ మారిటైం, ఇండస్ట్రియల్ గేట్‌వేగా తీర్చిదిద్దుతున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియా ఫౌండేషన్ అధ్యక్షుడు రామ్ మాధవ్, ఇండియన్ నేవీ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్, నావికాదళ మాజీ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠీ, వివిధ దేశాల రాయబారులు, ఆసియాన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సత్యసాయిబాబా సేవలు, బోధనలు భావితరాలకు స్ఫూర్తిదాయకం

-మొదటిపేజీ తరువాయి

విద్యాసంస్థలను స్థాపించడం, వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ఆధునిక ఆసుపత్రులను ఏర్పాటు చేయడం, తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు భారీ నీటి సరఫరా పథకాలను చేపట్టడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనమని వివరించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ప్రాథమిక అవసరాలను గుర్తించి, విద్య, వైద్యం, తాగునీరు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా మానవాళి సంక్షేమం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత మానవతావాదిగా సత్యసాయిబాబా ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించుకున్నారని తెలిపారు.సత్యసాయిబాబా చూపిన సేవా మార్గం, ఆయన అందించిన ఆధ్యాత్మిక సందేశం, మానవతా బోధనలు భావితరాలకు నిరంతరం అందాలనే సంకల్పంతో ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించినట్లు మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఈ నిర్ణయం ద్వారా సత్యసాయిబాబా ఆశయాలు, సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను యువతకు, విద్యార్థులకు, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు మరింత చేరువ చేయవచ్చని అభిప్రాయపడ్డారు.

నేటి సమాజంలో స్వార్థం, అసహనం, విభేదాలకు తావులేకుండా ప్రేమ, ఐక్యత, సహనం, సేవాభావం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, సత్యసాయిబాబా బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన ఆదర్శాలని తెలిపారు.మానవ సేవే మాధవ సేవ"లిలి అనే గొప్ప సందేశంతో జీవితాన్ని సాగించిన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశయాలను మనమంతా ఆచరణలో పెట్టాలని, సమాజ సేవలో భాగస్వాములవుతూ ఆయన చూపిన మార్గంలో పయనించాలని మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

మున్సిపల్ చైర్మన్ల పట్టాభిషేకం

-మొదటిపేజీ తరువాయి

నిర్వహించారు. విజయవాడ మేయర్‌గా వంగవీటి రాధాకృష్ణ (జనసేన), విజయనగరంలో అవనపు భార్గవి (టీడీపీ), ఏలూరులో రెడ్డి అప్పలనాయుడు (జనసేన), మచిలీపట్నంలో షేక్ అబ్దుల్ ఆబిదా (టీడీపీ), గుంటూరులో కోవెలమూడి లక్ష్మీ అపర్ణ (టీడీపీ), ఒంగోలులో నల్లమల్లి శ్రీశిల్పా (టీడీపీ), నెల్లూరులో పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్ (టీడీపీ), తిరుపతిలో మన్నె శ్రీనివాస ప్రసాద్ (టీడీపీ), చిత్తూరులో కటారి హేమలత (టీడీపీ), కడపలో మట్లీ సువర్ణ (టీడీపీ), కర్నూలులో బొల్లెద్దుల విజయ ప్రత్యూష (టీడీపీ), అనంతపురంలో రమేశ్ గౌడ్ (వైఎస్సార్‌సీపీ) మేయర్లుగా ప్రమాణ స్వీకారం చేశారు. విశాఖ డిప్యూటీ మేయర్ పదవి బీజేపీకి ఆశించినా దక్కలేదని బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమిలో సీట్ల సర్దుబాటులో బీజేపీకి తక్కువ సీట్లు ఇచ్చారని కూడా ఆవేదన వ్యక్తం చేశారు. పిఠాపురం మున్సిపాలిటీలో వైస్ చైర్మన్ ఎన్నిక వేళ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. జనసేనలోనే ఇద్దరు కౌన్సిలర్లు పోటీ పడ్డారు. తొలుత టీడీపీ కౌన్సిలర్ ప్రతిపాదించిన బొజ్జా వెంకటేశ్వరరావుకు కేవలం 5 మంది మద్దతు మాత్రమే వచ్చింది. తర్వాత జనసేన కౌన్సిలర్ పిండి సంధ్య పేరు ప్రతిపాదన రావడంతో కూటమిలో చీలిక వచ్చింది. చర్చల అనంతరం బొజ్జ వెంకటేశ్వరరావును వైఎస్ చైర్మన్‌గా ఎంపిక చేశారు. ఈ క్రమంలో ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అనుచరుడు చక్రిపై జనసేన నేతలు దాడి చేశారంటూ సమావేశంలో కొంతసేపు గందరగోళంగా మారింది.

సర్పంచ్ అభ్యర్థిగా పులగం తరుపున ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి

తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 23: అనపర్తి మండలం కుతుకులూరులో పంచాయతీ ఎన్నికలు సందర్భంగా కుతుకులూరు గ్రామ పంచాయతీ కూటమి సర్పంచ్ అభ్యర్థిగా పులగం బుల్లిరెడ్డికి మరియు కూటమి బలపరచిన వార్డు మెంబర్స్ అభ్యర్థులకి తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు.



పిఠాపురం,గొల్లప్రోలుల్లో చైర్మన్,వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎంపీ

కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 23: పిఠాపురం, గొల్లప్రోలు మున్సిపల్ కార్యాలయాల్లో నిర్వహించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలతో పాటు నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పిఠాపురం మున్సిపల్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ దానం లాజర్ బాబుని అలాగే గొల్లప్రోలు మున్సిపల్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ కడారి తమ్మయ్య నాయుడు గారిని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ గారు ఘనంగా అభినందించారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలు, మార్గదర్శకాల అనుగుణంగా, ప్రజల ఆకాంక్షల మేరకు పట్టణ సమగ్ర అభివృద్ధికి నూతన పాలకవర్గం అంకితభావంతో కృషి చేయాలని సూచించారు.



పుట్టపర్తి లో సత్యసాయిబాబా ని దర్శించుకున్న సతీశన్ కేరళ ముఖ్యమంత్రి

ఘన స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు







అంకుశం న్యూస్ పుట్టపర్తి నవంబర్ 23 సత్యసాయి జిల్లా పుట్టపర్తి పట్టణంలో జరుగుతున్న భగవాన్ సత్యసాయిబాబా 101 వ జయంతి వేడుకల్లో కేరళ ముఖ్యమంత్రి సతీషన్ పాల్గొన్నారు పుట్టపర్తి కి చేరుకున్న ముఖ్యమంత్రి నేరుగా సత్య సాయిబాబా మహాసమాధిని సందర్శించి ప్రార్థనలు చేశారు కేరళ ముఖ్యమంత్రి పుట్టపర్తికి రావడంతో జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంది కట్టుదిట్టమైన భద్రతచర్యలు తీసుకుంది తీసుకుంది అంతకుముందు పుట్టపర్తికి చేరుకున్నభగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతోత్సవాలలో పాల్గొనేందుకుఉదయం 08:18 గంటలకు ఎ. ణ. సతీశన్ కేరళ ముఖ్యమంత్రి పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయానికి విచ్చేసిన కేరళ ముఖ్యమంత్రి కి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్,జిల్లా ఎస్పీ సతీష్ కుమార్,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికారు.

గడేకల్‌లో సర్పంచ్ అభ్యర్థిగా బోయ. మహేశ్వరి నామినేషన్

సర్పంచ్‌తో పాటు పలువురు వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు

గ్రామ అభివృద్ధి ఆకాంక్షలే లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలిచామంటున్న

సర్పంచ్ అభ్యర్థి బోయ. మహేశ్వరి



అంకుశం న్యూస్ విడపనకల్ నవంబర్ 23 : విడపనకల్లు మండలం గడేకల్లు గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా వైయస్సార్సీపి బోయ.మహేశ్వరి సోమవారం నామినేషన్ దాఖలు చేయగా,ఆమెతో పాటు పలువురు వార్డు సభ్యుల అభ్యర్థులు సైతం నామినేషన్లు సమర్పించారు.గ్రామ రాజకీయాల్లో ఎన్నికల సందడి నెలకొనగా,అభ్యర్థుల నామినేషన్లతో పోటీ వాతావరణం ఊపందుకుంది.గ్రామ అభివృద్ధి,ప్రజాసమస్యల పరిష్కారం,మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ఎన్నికల బరిలోకి ప్రజల మద్దతుతో నిలిచామని సర్పంచ్ అభ్యర్థి బోయ.మహేశ్వరి మరియు వార్డ్ అభ్యర్థులు తెలిపారు.

పోరుమామిళ్లను మున్సిపాలిటీ స్థాయిలో అభివృద్ధి చేస్తాం

-- ఎంఎల్సీ గోవిందరెడ్డి



పోరుమామిళ్ల, నవంబర్ 23 (అంకుశం పత్రిక): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీబలపరచిన సర్పంచ్ అభ్యర్థి షేక్ అర్షియా విజయాన్ని కాంక్షిస్తూ... ఎంఎల్సీ గోవిందరెడ్డి, వైఎస్ఆర్సీపి సీనియర్ నాయకుడు గుబ్బా చంద్రశేఖర్ సోమవారం పోరుమామిళ్ల పట్టణంలోని వైశ్య బజార్ లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రతి గడపకు వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ షేక్ అర్షియాకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. వంకాయ గుర్తుపై ఓటు వేసి అర్షియాను సర్పంచ్‌గా గెలిపిస్తే పోరుమామిళ్లను మున్సిపాలిటీ స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి వార్డులో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని ఎంఎల్సీ అన్నారు. ఈ ప్రచారంలో వైఎస్ఆర్సీపి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

పోరుమామిళ్ల అభివృద్ధే లక్ష్యం..



పోరుమామిళ్ల, నవంబర్ 23(అంకుశం పత్రిక): మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ సునీహాకు మద్దతుగా నల్లేరు విశ్వనాధరెడ్డి రామాయపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పోరుమామిళ్ల సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న షేక్ సునీహాకు ప్రజలంతా తమ మద్దతు తెలియజేయాలని కోరారు. నవంబర్ 26న బ్యాలెట్ పేపర్ 6వ నంబర్‌లో ఉన్న కప్పు, సాసర్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి షేక్ సునీహాకు మీ మద్దతు తెలియజేయాలని కోరారు.

కొలువుదీరిన అనంత కార్పొరేషన్ నూతన మేయర్ పాలకవర్గం







అంకుశం న్యూస్అనంతపురం, నవంబర్ 23 :ఈ- అనంతపురం నగరంలోని నగరపాలక సంస్థలో ఉన్న కౌన్సిల్ హాల్ లో సోమవారం అనంతపురం నగరపాలక సంస్థ, ప్రత్యేక సమావేశం 2026 ఏర్పాటు చేయగా, మేయర్, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం మరియు డిప్యూటీ మేయర్ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. నగర పాలక సంస్థ ప్రిసైడింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ వారి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది.కౌన్సిల్ తరఫున ముందుగా మేయర్ చిట్టూరు రమేష్ చేత, అనంతరం కార్పొరేటర్ల చేత ప్రిసైడింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. సమావేశానికి మొత్తం 62 మంది కార్పొరేటర్లు హాజరయ్యారు. లిడిప్యూటీ మేయర్ గా 8వ డివిజన్ కార్పొరేటర్ టి.స్వాతి ఏకగ్రీవంగా ఎన్నిక : అనంతరం నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఎన్నికను ప్రిసైడింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ చేపట్టారు. ఇందులో డిప్యూటీ మేయర్ ఎన్నిక విధి విధానాలను తెలియజేశారు. చేతులెత్తే పద్ధతిలో డిప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహించారు. కోరం ఉంది కాబట్టి డిప్యూటీ మేయర్ ఎన్నికను నిర్వహించారు.- 8వ డివిజన్ కార్పొరేటర్ టి.స్వాతిని డిప్యూటీ మేయర్ గా 56వ డివిజన్ కార్పొరేటర్ జి.లక్ష్మిరెడ్డి ప్రతిపాదించగా, 43వ డివిజన్ కార్పొరేటర్ రాజారావు బలపరిచారు. డిప్యూటీ మేయర్ పదవికి ఒకరే పోటీ చేయడంతో 8వ డివిజన్ కార్పొరేటర్ టి.స్వాతిని డిప్యూటీ మేయర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. అనంతరం టి.స్వాతికి డిక్లరేషన్ ఫారాన్ని అందజేశారు. తదనంతరం డిప్యూటీ మేయర్ గా టి.స్వాతి ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో ఎక్స్ అఫీషియో మెంబర్స్ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, అనంతపురము అర్బన్ శాసన సభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, నగర పాలక సంస్థ కమిషనర్ జశ్వంత రావు, సంబంధిత మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కార్తీక సమారాధన లో పాల్గొన్న మంత్రి వాసంశెట్టి సుభాష్

వన సమారాధనలు సామాజిక ఐక్యతకు, ఆత్మీయ అనుబంధానికి ప్రతీకలు

శెట్టిబలిజ సంఘాల ఐక్యత మరింత బలోపేతం కావాలి



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 23:ఈకార్తీక మాసంలో నిర్వహించే వన సమారాధనలు ప్రకృతితో మమేకం కావడంతో పాటు, సామాజిక ఐక్యతను పెంపొందించడానికి, ఆత్మీయ అనుబంధాలను బలోపేతం చేసుకోవడానికి చక్కని వేదికగా నిలుస్తాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని నున్న యజ్ఞ గార్డెన్స్‌లో విజయవాడ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వన సమారాధన కార్యక్రమంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా కుల సంఘాల సభ్యులంతా కుటుంబ సమేతంగా ఒకచోట చేరి ఆత్మీయంగా గడపడంతో పాటు, పరస్పర పరిచయాలు, స్నేహ సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. శెట్టిబలిజ సామాజిక వర్గంలో సామూహిక జీవనం, ఐక్యత, పరస్పర సహకార భావన పెంపొందించుకోవాలని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ ప్రేమపూర్వక వాతావరణాన్ని నిర్మించుకోవాలని సూచించారు. ఇతర సామాజిక వర్గాలను గౌరవిస్తూ, తమ సంఘ సభ్యుల మధ్య సోదరభావం, ఐక్యతను పెంపొందించుకోవడం ఎంతో అవసరమన్నారు. మధ్యతరగతి కుటుంబాలకు విద్యే గొప్ప ఆస్తి అని పేర్కొన్న మంత్రి, పిల్లలకు నాణ్యమైన విద్య అందించి ఉన్నతంగా ఎదిగేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. విద్య ద్వారానే పిల్లలు జీవితంలో మంచి అవకాశాలను అందిపుచ్చుకుని కుటుంబాలకు, సమాజానికి గౌరవం తీసుకువస్తారని అన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపడానికి, సమాజంలో ఐక్యతా భావాన్ని పెంపొందించడానికి వన సమారాధనలు ఎంతగానో దోహదపడతాయని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి, విజయవాడ శెట్టిబలిజ సంఘ నాయకులు, పెద్ద సంఖ్యలో శెట్టిబలిజ సంఘ సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. తొలిత శెట్టిబలిజల జాతిపిత స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

శ్రీ సత్య సాయి బాబా 101వ జయంతి సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు అందజేత!



అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 23 ధర్మవరం పట్టణానికి చెందిన జగ్గా లోకనాథ్ కళ్యాణ చక్రవర్తి భరణి తదితరులు జగ్గా కుటుంబ సభ్యులు సోమవారం పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా గారి 101 జయంతి సందర్భంగా ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో వృద్ధులకు చలికాలం దుప్పట్లు అందజేశారు. సేవా రంగంలో సత్య సాయి సేవా సంస్థలు చేస్తున్న సేవలు మరువలేనిది అని జగ్గా లోకనాథ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. సత్య, ధర్మ, శాంతి, ప్రేమల శాంతి సందేశం బాబా అందించిన దివ్య సందేశం అని వారు పేర్కొన్నారు అనాధ ఆశ్రమం లోని వారికి శ్రీ సత్య సాయి బాబాజయంతి శుభాకాంక్షలు తెలిపారు

వైసిపి నుండి కూటమిలోకి చేరిక- ఆహ్వానించిన ఎమ్మెల్యే



తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 23 : అనపర్తి వైసిపి నాయకులు చింత భాస్కర రామారావు, రౌతు రాజేంద్ర,పొట్లూరి రాము,రౌతు రామకృష్ణ ,కేత దుర్గారావు, పడాల రాజు, సీరం బాబురావు,ఎల్.శరత్ మరియు 23 కుటుంబాలకు బిజెపి కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. వైసిపి నాయకులు పిన్నిరెడ్డి శ్రీను,పిల్ల రాంబాబు,నట్ల అప్పారావు,సిహెచ్ మోసి, నడిగట్ల సత్తిబాబు,కాశి శ్రీను మరియు 13 కుటుంబాలకు టిడిపి కండువా కప్పి టిడిపి లోకి ఆహ్వానించిన అనపర్తి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, అనపర్తి మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు, అనపర్తి టౌన్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపిలో చేరిన నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు

పోరుమామిళ్ల, నవంబర్ 23 (అంకుశం పత్రిక): మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కోడూరు లక్ష్మీనారాయణ సోమవారం బద్వేల్ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అదనపు సమన్వయకర్త శ్రీ నల్లేరు విశ్వనాథ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా నల్లేరు విశ్వనాథ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విడపనకల్ సర్పంచ్ అభ్యర్థిగా టీడీపీ తరఫున బండి.శాంతి నామినేషన్ దాఖలు



అంకుశం న్యూస్ విడపనకల్లు నవంబర్ 23 : విడపనకల్లు గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ టిడిపి సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు సహకారంతో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తరఫున సర్పంచ్ అభ్యర్థిగా బండి.శాంతి నామినేషన్ దాఖలు చేశారు."అభివృద్ధి ఊపిరిగా, జన సంకల్పమే ధ్యేయముగా" అనే నినాదాలతో గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తాననే సంకల్పంతో ఆమె ఎన్నికల బరిలోకి దిగారు. సైకిల్ గుర్తు, టీడీపీ జెండాలు మరియు పసుపు కండువా నేపథ్యంతో రూపొందించిన ప్రచార పోస్టర్ ద్వారా గ్రామ ప్రజల మద్దతును కోరుతూ అభ్యర్థి తమ ప్రచారాన్ని ప్రారంభించారు. పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ విజయం కోసం టీడీపి నాయకులు, కార్యకర్తలు సన్నద్ధమవుతున్నారు.

అనపర్తిలో జోరుగా వైయస్ఆర్సిపి ఎన్నికల ప్రచారం హోరు

అనపర్తి 17వ వార్డులో సర్పంచ్... వార్డు సభ్యుల ఇంటింటి ప్రచారం ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి





తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 23: ఈనెల 29న జరగనున్న అనపర్తి గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఆదివారం 17వ వార్డులో వైయస్ఆర్సిపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిని చుట్టూరి సీతారత్నం, వార్డు సభ్యురాలు పంపన శ్రీదేవిలు ఓట్లు అభ్యర్థిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థిని శ్రీమతి చుట్టూరి సీతారత్నం 17వ వార్డు సభ్యురాలు పంపన శ్రీదేవిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. రాష్ట్రంలో సామాన్యులు ప్రశాంతంగా జీవించే పరిస్థితి లేదని బియ్యం, పప్పులు, ఉల్లిపాయలతో సహా నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటికే రెండుసార్లు విద్యుత్ ఛార్జీలు, రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచి ప్రజలపై భారం మోపిందని ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ అభ్యర్థి, ఉపసర్పంచ్ అభ్యర్థి నల్లమిల్లి వెంకటరెడ్డి (నేషనల్), వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ వారా కుమారి, మండ శ్రీను, నందికోళ్ల రవికుమార్, ఎన్. ప్రసాద్ కుమార్, అనిల్ కుమార్, వేళంగి ప్రసాద్, నందికోళ్ల వెంకటేష్, కప్పల ఆనంద్, సన్నపు ఆకాష్, పెట్ట రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా కార్యాలయంలో మేయర్ రమేష్ గౌడ్ 21 మంది కార్పొరేటర్లు సమావేశం....

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దిశానిర్దేశం చేశారు...



అంకుశం న్యూస్,అనంతపురం,నవంబర్ 23 : అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల సమయంలో ప్రజలకు తామిచ్చిన హామీ మేరకు ఈ నగరానికి కాపలాదారులుగా ఉంటామని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. కూటమి నేతల అవినీతిని ఎప్పటికప్పుడు ఎండగడుతూనే అనంతపురం నగరాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. కార్పొరేషన్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం నేపథ్యంలో సోమవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో మేయర్గా గెలిచిన రమేష్ గౌడ్తో పాటు 21 మంది కార్పొరేటర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనంతపురం నగరంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలందరికీ తెలుసని తెలిపారు. మేయర్గా రమేష్గౌడ్తో పాటు 21 మంది వైసీపీ కార్పొరేటర్లను గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కొత్తగా ఎన్నికైన కార్పొరేటర్లందరికీ శు భాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల్లో అనంతపురం ప్రజలు విలక్షణ తీర్పు ఇచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అనంతపురంలో ప్రజలకు ప్రశాంతత కరువైందన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండాపోయిందని, జనం బిక్కుబిక్కుమంటూ బతికే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. మేయర్ రమేష్ గౌడ్ నాయకత్వంలో అనంతపురంలో అభివృద్ధికి సహకరిస్తూనే ఎవరు అన్యాయంగా వ్యవహరించినా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటామన్నారు. కౌన్సిల్లో కార్పొరేటర్ల సంఖ్యాబలం తక్కువగా ఉన్నా బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తామన్నారు. గతంలో వైఎస్ జగన్మోహన్రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో అనంతపురంలో రూ.1200 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల కష్టంతో ఈ విజయం దక్కిందని, అన్ని డివిజన్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా మేయర్ రమేష్ గౌడ్ నాయకత్వంలో కార్పొరేటర్లు ముందుకు సాగుతారని తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు అనంతపురంలో పరిపాలన కొనసాగిస్తామని చెప్పారు.

విజయవాడ నగర అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తాం

విజయవాడ పార్లమెంట్ సభ్యులు ఎంపీ కేశినేని శివనాథ్ మేయర్ వంగవీటి రాధా, డిప్యూటీ మేయర్ చెన్నుపాటి కాంతిశ్రీ, నూతన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్



అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 23 విజయవాడ నగరపాలక సంస్థలో ఎన్డీఏ కూటమి తరఫున నూతనంగా ఎన్నికైన మేయర్, డిప్యూటీ మేయర్ మరియు కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన మేయర్ వంగవీటి రాధాకు ఎంపీ కేశినేని చిన్ని ఘనంగా స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. డిప్యూటీ మేయర్గా ఎన్నికైన చెన్నుపాటి కాంతిశ్రీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్, నూతన కార్పొరేటర్లతో కలిసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ విజయవాడ నగర ప్రజలు ఎన్డీఏ కూటమిపై చూపించిన అపారమైన ఆదరణ, విశ్వాసానికి నగరపాలక సంస్థ ఎన్నికల్లో లభించిన చారిత్రాత్మక విజయం నిదర్శనమని పేర్కొన్నారు. నగర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రజలు కూటమికి అద్భుతమైన మెజారిటీని అందించారని, ఈ విజయాన్ని ప్రజలు తమపై ఉంచిన నమ్మకానికి ప్రతిరూపంగా భావిస్తున్నామని తెలిపారు.మేయర్ ప్రమాణ స్వీకారం అనంతరం కూటమి కార్పొరేటర్లందరూ ప్రమాణ స్వీకారం చేశారని, డిప్యూటీ మేయర్ ఎన్నికలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి చెన్నుపాటి కాంతిశ్రీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు విశ్వాసం వ్యక్తం చేశారని అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అందిస్తున్న అభివృద్ధి ఫలాలను గుర్తించిన ప్రజలు, విజయవాడలో ట్రిపుల్ ఇంజిన్ సర్కార్కు సంపూర్ణ మద్దతు, ఆశీర్వాదం అందించారని పేర్కొన్నారు. లివిజయవాడకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యంలి విజయవాడ నగరానికి పూర్వవైభవం తీసుకురావడమే ఎన్డీఏ కూటమి ప్రధాన లక్ష్యమని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. నగరంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, మెరుగైన రహదారుల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, ప్రజలకు అవసరమైన ఇతర సౌకర్యాల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మేయర్ వంగవీటి రాధా, డిప్యూటీ మేయర్ చెన్నుపాటి కాంతిశ్రీ, నూతన కార్పొరేటర్లందరూ సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నగర అభివృద్ధికి కృషి చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ విజయవాడను రాష్ట్రంలోనే ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా పనిచేస్తామని తెలిపారు. లిపార్టీ ఆవిర్భావం నుండి అనుబంధం.. పోరాట స్ఫూర్తికి దక్కిన సముచిత గౌరవంలి డిప్యూటీ మేయర్గా చెన్నుపాటి కాంతిశ్రీ ఎంపిక వెనుక ఉన్న ప్రత్యేక కారణాలను ఎంపీ కేశినేని చిన్ని వివరించారు. ఆమె కుటుంబానికి టీడీపీ ఆవిర్భావం నుండి పార్టీతో విడదీయరాని అనుబంధం ఉందని, తరతరాలుగా పార్టీ పట్ల అంకితభావం, నిబద్ధత, విశ్వాసంతో ఆ కుటుంబం పనిచేస్తోందని తెలిపారు. 2019--2024 మధ్య కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులు, రాజకీయ వేధింపులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా చెన్నుపాటి కాంతిశ్రీ భర్త, సీనియర్ నాయకులు గాంధీ రాజకీయ కక్ష సాధింపు దాడుల్లో తీవ్రంగా నష్టపోయి ఒక కన్ను కోల్పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. అయినప్పటికీ ఆ కుటుంబం ఎలాంటి ఒత్తిళ్లకు వెనుకడుగు వేయకుండా పార్టీ కోసం ధైర్యంగా నిలబడి పోరాటం చేసిందని కొనియాడారు. పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసం, అంకితభావం, పోరాట స్ఫూర్తి కలిగిన అటువంటి కుటుంబానికి సముచిత గుర్తింపు, గౌరవం కల్పించాలనే ఉద్దేశంతో చెన్నుపాటి కాంతిశ్రీ పేరును ప్రతిపాదించడం జరిగిందని వివరించారు. ఆమె కుటుంబం పార్టీకి అందించిన సేవలు, సీనియారిటీ, పార్టీ పట్ల విధేయత, కష్టకాలంలో ప్రదర్శించిన పోరాట పటిమను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆమె పేరును డిప్యూటీ మేయర్ పదవికి ప్రతిపాదించడం సముచిత నిర్ణయమని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టకాలంలోనూ అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తల సేవలను పార్టీ నాయకత్వం ఎప్పటికీ మరచిపోదని, వారికి తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తుందనే బలమైన సందేశాన్ని చెన్నుపాటి కాంతిశ్రీ ఎంపిక చాటిచెబుతోందని అన్నారు. ఈ నిర్ణయం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని న...

ధర్మవరం మున్సిపల్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవం

ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మంత్రి సత్య కుమార్ పరిటాల శ్రీరామ్ చిలకం మధుసూదన్ రెడ్డి **అంకుశం న్యూస్ ధర్మవరం నవంబర్ 23** శ్రీ సత్యసాయి జిల్లా పరిషత్ ఛైర్మన్ పరిటాల శ్రీరామ్ సోమవారం జిల్లాలో బిజీ బిజీగా పర్యటించారు. ఉదయం హిందూపురంలో ఎమ్మెల్యే, ప్రముఖ సినీ నటుడు నందమూరి బాలకృష్ణతో భేటీ అయ్యారు. హిందూపురంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో శ్రీరామ్ మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పరిషత్ పీఠాన్ని అధిరోహించిన సందర్భంగా బాలకృష్ణకు పుష్పగుచ్ఛం అందించి ఆశీస్సులు అందుకున్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల బలోపేతం, స్థానిక సంస్థల పనితీరుపై ఇరువురు నేతలు కాసేపు ఆత్మీయంగా మాట్లాడుకున్నారు. నూతన బాధ్యతలలో పరిటాల శ్రీరామ్ విజయవంతంగా రాణించాలని బాలకృష్ణ ఆకాంక్షించారు. అనంతరం ధర్మవరం చేరుకున్న పరిటాల శ్రీరామ్, మున్సిపల్ కార్యాలయంలో జరిగిన నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. ఈ వేడుకలో మంత్రి సత్యకుమార్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన పరిశే సుధాకర్కు, నూతన వార్డు కౌన్సిలర్లందరికీ పరిటాల శ్రీరామ్ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ.. ధర్మవరం ఓటర్లు కూటమిపై ఉంచిన విశ్వాసానికి తగినట్లుగా పరిపాలన సాగాలని సూచించారు. పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మెరుగుదలపై కొత్త పాలకవర్గం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. జిల్లా పరిషత్ నిధుల సహకారంతో ధర్మవరం ప్రాంత ప్రగతికి తన వంతు తోడ్పాటు ఎల్లప్పుడూ అందిస్తానని స్పష్టం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ధర్మవరాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ పురపాలికగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం కూటమి శ్రేణులు, స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో వచ్చి నూతన జడ్పీ ఛైర్మన్ పరిటాల శ్రీరామ్కు శుభాకాంక్షలు తెలిపారు.



సింగనమల నియోజకవర్గంలో టీడీపీ దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయి

-- మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్...





అంకుశం న్యూస్,అనంతపురం,నవంబర్ :23 చెన్నంపల్లి గ్రామంలో వైఎస్సార్సీపీ మాజీ ఎంపీటీసీ నాగయ్యపై టీడీపీ నాయకుల దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి.టీడీపీ దౌర్జన్యాలు రోజురోజుకూ పెరుగుతున్నా జిల్లా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శ. అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని నియోజకవర్గంలో టీడీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని మండిపాటు. ఎల్లనూరు, పుట్లూరు మండలాలను వదిలిపెట్టి ఉంటే ఆ రెండు మండలాలను కూడా వైఎస్సార్సీపీ కైవసం చేసుకునేదని వ్యాఖ్య.దాడిలో గాయపడిన మాజీ ఎంపీటీసీ నాగయ్యకు న్యాయం చేయాలని డిమాండ్.చెన్నంపల్లి గ్రామంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని కోరిన శైలజనాథ్. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలని విజ్ఞప్తి.

యాంటీ బైక్రోబియల్ రిసిస్టెంట్ పై అవగాహన



అంకుశం న్యూస్ ఉరవకొండ నవంబర్ 23 : యాంటి బైక్రోబియల్ రెసిస్టెంట్ పై అవగాహనా వారోత్సవాలను వైద్య సిబ్బంది సూచించారు. సరైన విధంగా మందులు వియోగించక పోవడం వలన కలిగే అనర్థలు గురించి రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. ఎమ్ డి. షఫీ,సిహెచ్ఓ.నాగరంగయ్య మండల పరిధిలోని మోపిడిలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కొంతమంది అవసరం లేకపోయినా యాంటి బయాటిక్స్ వాడకం, మరికొందరు కోర్సు ను మధ్యలో ఆపివేయడం డాక్టర్ సలహా లేకుండానే మందులు వాడడం లాంటి వాటి వలన శరీరంలో రెసిస్టెన్స్ పెరిగి అవసరం అయినప్పుడు వారికి మందు పని చేయక సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. కావున ఏదైనా జబ్బు పడినప్పుడు తప్పక వైద్యులు సూచించాన మందులు నిర్ణత మొతాదు సూచించిన సమయం వరకు తప్పకుండ వాడాలని,స్వీయ వైద్యం హానికరం అని వివరిం చారు.వ్యాధులు సోకకుండ నివారణ చర్యలు ఉత్తమని సరైన పోషకాహారం, వ్యాయామం నడక లాంటివి పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో హెల్త్ సుపర్వైజర్ శేఖర్,హెబ్సిబా,హెల్త్ అసిస్టెంట్ రమేష్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నందమూరి బాలకృష్ణ ని కలిసి నూతన జడ్పీ చైర్మన్ పరిటాల శ్రీరామ్

పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురండి నందమూరి బాలకృష్ణ





అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 23 సత్యసాయి జిల్లాలో పార్టీ అభివృద్ధికి ప్రభుత్వ ప్రతిష్ట పెంచేందుకు కృషి చేయాలని ప్రభుత్వం పార్టీ ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని నూతన జిల్లా పరిషత్ చైర్మన్ పరిటాల శ్రీరామ్ కు హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సూచించారు హిందూపూర్ పట్టణానికి మునిసిపల్ ఎన్నికల కోసం విచ్చేసిన స్థానిక శాసనసభ్యుడు నందమూరి బాలకృష్ణను పరిటాల శ్రీరామ్ కలుసుకున్నారు పరిటాల కుటుంబానికి ఆప్తులు, హిందూపురం శాసనసభ్యులు, సినీ నటులు నందమూరి బాలకృష్ణ ని ఈరోజు ఉదయం హిందూపురంలోని ఆయన కార్యాలయంలో గౌరవ పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్న శ్రీ సత్యసాయి జిల్లా నూతన జడ్పీ చైర్మన్ పరిటాల శ్రీరామ్.. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ కు బాలకృష్ణ పలు సూచనలు చేశారు

అనంత జిల్లాలో మూడవ విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతం

జిల్లా ఎస్పీ పి జగదీష్ పటిష్ట భద్రత చర్యలు





అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం నవంబర్ 23 అనంతపురం జిల్లాలోని నియోజకవర్గాల్లోగ్రామ పంచాయతీ ఎన్నికల మూడవ విడత నామినేషన్ల ప్రక్రియ జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. లిజిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, తెలిపారు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో నామినేషన్ల కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాలు, నామినేషన్ల కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించమని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నిబంధనలు పాటించేలా పోలీసులు అవగాహన కల్పించారు. నామినేషన్ల కేంద్రాల వద్ద గుంపులు గుమికూడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించవద్దని సూచించారు. పోలీస్ బందోబస్తు తో పాటు డ్రోన్లు వినియోగించి పరిస్థితులను పర్యవేక్షించారు. నామినేషన్ల ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులకు సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు జిల్లా ఎస్పీ జగదీష్ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల తదుపరి ప్రక్రియ కూడా ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట భద్రతా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.